తే॥ ఇన్నాళ్ళుపర్యంత నా ప్రాణమ్ములోనఁ
నిలచి యొప్పెడినేఁ సత్యమ్ము, నాకి
కంబు తలఁచుట నారితి గాకయున్న
నప్పుగమ్ముఁ, నని కల్మికరణలు కరిపిని॥ 150

వ॥ అయ్యవసరమ్మున నతండు గనుంగొన వెలిచి నాలిక ముఖమ్ము
నఁ దెలవెల్లు నాత్మవల్లభుం జూచి యువతి! పతివ్రతాభరణం బనసి గాఢా
లింగనంబుఁ జేసి రత్నాంధకారంబులు విడిచెనంత. 151

కం॥ సంతోషమ్మున భిక్షుం
డంతయు వీక్షింపుచుండ నద్దూతికయు
త్యంత విషాదమ్మునఁ గడుఁ
జింతింపుచునుండె మఱల చేష్టలుదక్కన్॥ 152

వ॥ అంతఁ దన్నెల్లభుండగు శ్రీరాముండు పురజనమ్ములతోఁ బనులఁ
జేయుచుండ్రిని ముంగిట నిలువంబడి తన భార్యం బిలిచి తురికాసంఘమ్ము
దెచ్చియిమ్మనిన నది మొగమ్ము గానరాకుండ నిలయమ్ములోనుండి చేయి
సాచి యొక్క కత్తి యిచ్చిన నది తాలతురిక గాకుండుటం గలంగి గృహ
మధ్యంబున నం బడినట్టి నాటంత లేకకనియు సమయంబని విస్మయశోకమ్ములు
నల్పించుకొని యప్పుడు. 153

శా॥ మున్నుఁగాన్ కత్తి కరమ్మునందుఁ దనరన్ మెత్తో కెంపాయెనిఁకన్!
నిక్కి యిప్పుడు గావరో! నిపవరాధిన్ నన్ను మన్నత్తు, చేఁ
జిక్కించుట్టుక యింతచేసెననుచుం జేరెందవలారిం బ్రభున్
నిక్కం బంచుజనమ్ము వీథులఁదను స్వీకరింప దుఃఖింపుచున్॥ 154

సీ॥ అతలవరి భూతలాధిపు కెటిగింపఁ
గుపితుండై మంగలి నప్పుడప్పటి
తెప్పించి సభఁగూర్చి యిప్పుడీ పాపాత్ము
నేమిసేయఁగదగు నెఱుఁగఁజెప్పు
డన విని శాస్త్రమ్మునను వీని బ్రేయంగఁ
దగదని చెప్ప నత్తలిబనమున
సన్యాసి చన విచ్చి యవాల్యయ మిదియని
తెల జూచిరగుచు పత్యమ్ము చదివి

గీ॥ తగవుపోరు సృగాలమ్ము, తాఁ దలంప
భూరికపటాత్ముఁ డాషాఢభూతిచేత,
తంతువాయకుచే దూతి, తేఁక తనక
స్వార్థముఁగఁబొందె నీ మూఢవర్తనములను 155

వ॥ వెండియు నమ్మహాత్ముండు సవిస్తరముగా నెఱింగింప వత్స భోజనంబులు విస్మయంబు నందిరి నరేంద్రుండును నాయుండున్నని వివరింప నా శిరశ్శ్మయము నకవ్యాళోత్తంసమై యొండేనియుం జనియె, నట్లు భిక్షుకజంబు కదూతికలు తమతమ నేరమిచే వ్యథాచేటు నందిరి. అట్లు నేనును నా నేరమి కతంబున నిది దెచ్చుకొంటి ననిన విని కరటకుండు దమనకుం గర్తవ్యం బెయ్యది చెప్పుమనిన, దమనకుం డిట్లనియె. 156

కం॥ మృగవల్లభ వృషభులకును
బగ పుట్టఁగఁ జేసి ప్రేమ వాయఁగఁ జేయన్
దగిన మహోపాయము వెం
పుగఁ దలపోయంగవలయు బుద్ధి నటంచున్॥ 157

కవిరాజ విరాజితము॥

చలమున విక్రమసంపద నోర్వఁగరాని [బదిరాక్షి] యుపాయముచేఁ బెం
పలరఁగ గెల్వఁగవచ్చు నహీంద్రుని కబ్బలి భుగ్విభుమార్చినటన్
దెలుపు మటెట్లన మున్నొక ప్రస్తరకుండు దేఁకువ వాయసదంపతులు, పి
ల్లలఁగన నత్తరుకోటర నాగము లాఁచి కొనంగని శోకమునన్॥ 158

వ॥ ఒక్కనాఁ డవ్వాయసమిథునంబు నిజనికటంబునఁ బ్రసవసమయంబగు టెఱింగి తన సఖుండగు జంబుక ప్రవరుకడకుం జని మదీయ నివాసంబగు తరువున నొక్క కోటరమ్ముఁ జేరి యొక్క కాలసర్పంబు మదపత్యముల భక్షింపఁదొడంగె, తద పాయోపాయమ్ముఁ జెప్పుమనిన నతండతని కిట్లనియె. 159

కం॥ బక మొక్కటి విహాలసము
త్సుకతం దినిని యెండ్రిచేత సొంపరిమనినం
దకుఁ జేరదె హింసారం
భకులకు ధరలోనఁ జేటువాటిలకున్నే! 160